# హీనపుణ్యాలు

గంధం యాజ్ఞవల్క్యశర్మ

"జయ చనిపోయింది. కారణం మూర్ఛ లంటారు. నమ్మ బుద్ధి కావటంలేదు. నమ్మలేకపోతున్నాను." సుబ్బారావు దగ్గరనుండి వచ్చిన జాబులోని ముఖ్యాంశ మది.

నా 25 సంవత్సరాల జీవితంలో రేకెత్తించలేని ఆశ్చర్యాన్ని, అనుమానాన్ని అర్థం కాని మరేవో భావాలను కదలించి పెకలించిందా జాబు నాలో. కొన్ని క్షణాలవరకు చదివిన జాబునే చదువుతూ ఆలోచనారహితంగా అచైతన్యంగా అలాగే వుండిపోయాను. జయ చనిపోయిందనే భావం ఎంత ప్రయత్నించినా నాటుకోలేక అలా అలా గాలిలో రెపరెపలాడుతూ నిలచిపోయింది నాముందు.

పుట్టిన ప్రతివారూ గిడతారని నాకు తెలుసుకాని జయ లాంటి విచిత్ర వ్యక్తి అర్థం కాని జీవి నిష్క్రమించిందంటే అదేదో నమ్మలేని విశ్వాసం నాపుట్టాటలాడింది. కాని సుబ్బారావు వ్రాశాడు. "జయ చనిపోయిందట"

అర్థం కాని ఆలోచనలను పెనవేసికొని కాలేజికి వెళ్ళాను. మొదటి అవరు, సీనియర్ క్లాసుకు ఫిజిక్సు చెప్పాలని విఫల ప్రయత్నం చేశాను. మనస్సెక్కడో వుంది. సగంలో ఆపి స్టాప్ గదిలోకి వెళ్ళి కూర్చున్నాను. మనస్సంతా ఏదోలమైన బరువుగా, భారంగా వుంది. ప్రతి నిమిషంలోనూ ప్రపంచంలో ఎంతమంది చని పోవటం లేదు. చావు మానవాళికి ఎంత సహజమైంది....? కాని 'జయ' చనిపోయిందంటే చావు ఒక నూతనంగాను అసహజంగాను దుర్మార్గంగాను నాకెందుకు గోచరించాలి.?

సాయంత్రం 5 గంటలకు బీచిలో దూరంగా ఒంటరిగా కూర్చున్నాను. 4 సంవత్సరాల జీవిత పుటల వెనకనుంచి వచ్చిన్నా 'జయ' నాకు ప్రత్యక్షమైంది.

• • •

3 సంవత్సరాల గుంటూరులో తరువాతరం వచ్చి చదువుకోవాలనిపించింది. గుంటూరు హిందూ కాలేజిలో బి. ఎస్. సి. లో చేరాను. కాలేజిలో చేరాక మొదటి సారిగా నాముందు ప్రత్యక్షమైన సమస్య 'గది' గుంటూరంతా గాలించినా కాలేజి స్టూడెంటంటే గది దొరికేది కాదు. మొదటి నెల రోజులు ఎలాగో తెలిసిన వారింటిలో గడిపాను, ఆ తరువాత వారిని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక కాలేజికి సెలవు పెట్టి వెతికి అతి కష్టం మీద కొరిటపాడు అరండల్ పేట మధ్య ఒక మేడ క్రింది భాగంలో ఒక గది సంపాదించాను.

అగ్ని పర్వతాలమధ్య 'మంచు ముద్దలు' సంపాదించినట్లు ఎండమావులలోకి చొచ్చుకొని వెళ్ళి చల్లని కడివెడు పానీయం సంపాదించినట్లనిపించింది. గుంటూరులో బ్రహ్మచారి విద్యార్థికి గది దొరకటం యీ నా ఘన విజయాన్ని గర్వంగా వెల్లడి చేశాను. అంతాఫక్కున నవ్వారు. "ఎవరిదా భుజంగరావు ఇల్లేనా" అంటూ

'నాయినా! పరువు మర్యాదలను ఎక్కడున్నా వదిలేసి ఆ గదిలో చేరు. ఆ తరువాత ఆ పరువు మర్యాదల విషయం చిన్నగా మరచిపో' అన్నాడొక ఆసామి నేనాయింట్లో చేరబోతున్నానని తెలిసి.

తెల్లబోయాను!

"బహుశా! 4, 5 సంవత్సరాల తరువాతరం ఆ గదిలో చేరబోతున్నది నీవే ననుకుంటాను" అన్నాడొక మిత్రుడు.

"మీరు పొరబడ్డట్లున్నారు, అది వకీలు భుజంగరావుగారిల్లు—" అన్నాను.

"అవును — వకీలు భుజంగరావు గారిల్లే" అన్నారంతా! ఆకాశమంతటి పెద్దమనిషి తానుగ పడి 'రామం' పైకి రావలసిన వాడివి గౌరవనీయ కుటుంబంలో నుండి వచ్చిన వాడివి.... ఆ నికృష్టంలోకి జారిపడిపోకు —" అంటూ జబ్బ చరిచాడు.

గదిగోసం వెళ్ళినప్పుడు అంత చక్కగా మాటాడిన భుజంగరావు తన గృహాన్ని పడుపువృత్తితో సాగిస్తున్నాడంటే ఎలా నమ్మటం అనిపించింది.

అసభ్యత, నత్యదూరమైన విషయాలు వాటి స్థానాలలో ఎంత కాంతివంతంగా నైనా వెలుగగలవు. సత్యం, మంచి, పవిత్రత, చీకటిమైనక క్షుంగి పోవాన్ని దృష్టికి మరుగున మూసి పోవచ్చు అనే విషయం తెలిసినప్పటికి...... "నిప్పును చెదలంటదు" అనే ధైర్యం నన్ను ఆ గదిలో చేరమని పురికొల్పింది. జీవితాన్ని రైలు పట్టాలాంటి అభిప్రాయాలమీదనే దొరలించాలనే అభిప్రాయాన్ని త్రుంచివేసి ప్రయోగాలతో జీవితాన్ని గడపాలని నిర్ణయించి మూడవనాడే భుజంగరావుగారింట్లో చేరాను.

నేనా గదిలో చేరబోతున్నానని నన్నొకవిచిత్ర వ్యక్తిగా లోకరీతి తెలియని జీవిగా కేటాయించిన వారందరూ ఆశ్చర్యపోయి పశ్చాత్తాపపడే అంత నిశ్శబ్దంగా కాలాన్ని గడుపు మని భావించాను. రెండు చేతులు కలిపితేగాని ధ్వని పుట్టదు కదా అనుకున్నాను. కాని ఆ గదిలో చేరిన వారం రోజులలోనే అక్కడ బ్రతకటం దుర్భరమనిపించింది.

పైకి చక్కగా నవ్వుతూ సరదాగా మాట్లాడే వకీలు భుజంగరావు పరమనీచుడు. ఆ నవ్వే నవ్వు, ఆదరణ, ఆప్యాయత, మాయ పుచ్చటానికే. ఎంతో మంది యువకులను భ్రమలో పడవేసి "పడుపు వృత్తి సాగిస్తున్నాడు రాత్రి 9 గంటలు దాటితే చాలు వచ్చేవారు పోయేవారు పకపకలు.... గది తలుపులు మూసికొన్నా శరీరమంతా జెర్రులు ప్రాకినట్లుండేది.

భుజంగరావు ఎన్ని వివాహాలో నాకు సరిగా తెలియదు. కాని యిద్దరు ముగ్గురు వయసు తప్పిన స్త్రీలు కొళాయిదగ్గర కన్పించేవారు. పనిచేసే రాఘవయ్య వాళ్ళందరిని భుజంగరావు భార్యలనే చెప్పేవాడు. ఇక భుజంగరావుగారి సంతానం 5, 6 ఆడపిల్లలు. ఏ ఒక్కరికి వివాహం జరుగలేదు.

సాయంత్రమయ్యేసాటికి భుజంగరావు కూతుళ్ళందరూ కృత్రిమపు వేషాలతో తయారవుతూ వరండాలో కుర్చీలలో కూర్చొని పేకాడటం కబుర్లు చెప్పుకోవటం చేసేవారు. వారిమధ్యగా బయటకు వెళ్ళాలంటే సగం చచ్చి పోయేవాణ్ణి. ఎలాగో తలవంచుకుని నడిచేవాణ్ణి. సన్నం రోజులంతరువాత గదిమారుద్దామనుకొన్నాను కాని అర్థంకాని అభిమానం ఓడిపోతున్నాననే భయం నన్ను అందునుండి విముఖుణ్ణి చేశాయి.

ప్రపంచంలో ఎంతభాగం కృళ్ళి నశించి పోవటం లేదూ? అసలుమంచికి నిజమైన కాంతి చెదేకదా! మనకు తెలియకుండా ఎంతటి అమానుషం అసభ్యత, ప్రపంచంలో జరగటం లేదు? కాకుంటే ఇక్కడ నాకనులముందు జరుగుతోంది అంతేగా. అయినా చెదను చూస్తే నిప్పు కేటిభయం—?" అని మనసు సరి పెట్టుకొన్నాను.

• • •

ఆ గదిలో రెండు నెలలు నాకంట పడని మూర్తి" కన్పించటం మొదలెట్టింది ప్రొద్దున్నే కొళాయి దగ్గర. సరిగ్గా నేను పళ్ళుతోముకునే సమయం. ఆ ఇంట్లో వ్యక్తులంటే దూరంగా తొలగిపోయి నా దృష్టి పథంనుండి వారిని తప్పించటం నా కలవాటు. కాని 'ఆ అమ్మాయి చూస్తే నాలో ఏదో అవ్యక్త భావం నన్ను బంధించేది. ఆ 17 సం. రాల యువతి బాహ్య సౌందర్యం నన్నలా భ్రమింపచేసిందని అనలేను. నాలోని నిగ్రహశక్తిని ఆత్మసాక్షిగా ప్రశ్నించుకొన్నాను. నేనే పోవటం లేదని నిర్ణయించు కున్నాను.

గదితలుపులు మూసుకొని, వాలో నేనే వా

చుట్టూ ప్రపంచాన్ని నిర్మించుకొని కాలప్రవాహపు జోరువేగంలో కొట్టుకొని పోతున్న నా అమల సమాధిని విప్పుం చేసేందుకు భుజంగరావు కదపిన పావేమో?

ఈ నాభావం మొదలంటా చిద్రమైపోయింది. అది భుజంగరావు 'పావే' అయితే ఆ చినిగిన బట్టలు ఆ మూర్తి భవించిన దీనత....తెలవారు జాము 5 గంటలనుండి, 8 గంటలవరకు పైకి క్రిందికి నీళ్ళుమోసే కర్మేం? ఇదేవో పిచ్చి మొక్కలమధ్య సంపెంగ...నిర్లక్ష్యం చేయబడిన బ్రతుకు.

ఒకనాటి సాయంత్రం ఎటూ వెళ్ళబుద్ధివేయక గదిలోనే వుండిపోయాను. రాఘవయ్య కన్పించాడు కొళాయిదగ్గర.

"రాఘవయ్యా!" అని పిలిచాను.

బొలారిపట్టలో మెడపట్టుకొని పోవడంతో ఆ మెడను అటూఇటూ త్రిప్పలేక తానే ఒకచుట్టు తిరిగి రాఘవయ్య వెనుకకు తిరిగి "ఏమిటి" అన్నాడు.

'ఎవరా అమ్మాయి...?" దూరంగా పెరడులో చెట్లకు నీళ్ళు పోస్తున్న అమ్మాయి కేసి వ్రేలు చూపుతూ ప్రశ్నించాను. రాఘవయ్య మరో ప్రదక్షిణం చేసి దగ్గరగావచ్చి 'భుజంగరావుగారి చిన్నకూతురు—జయమ్మ' .. పాపం ...." అని ఏదో చెప్పబోయి పైనుండి పిలుపు రావటంతో వెళ్ళిపోయాడు.

ఏమిటో ఆ పాపం...?

పైనుండి 'జయా' చాకలివచ్చాడు, బట్టలు లెక్క చూడు" కేక విన్పించింది.

'జయ"

"మోయలేని దైన్యాన్ని భరిస్తూ... వయసుకు మించిన అనుభవాలను అశ్రుకణాలచాటున మ్రింగివేస్తూ "ఆ కన్పించే, మూర్తి" "జయ" ట. నాకలా పరిచయమయింది జయ.

'గులకరాలలో వెలిగిపోతున్న మాణిక్యమా! అనే భావం నాలో సుడులు తిరిగేది.

ఒకనాడెందుకో అప్రయత్నంగా అనాలోచనీయంగా కొళాయిదగ్గర నిలువబడిన "జయను. చూస్తూవుండి పోయాను కొన్ని క్షణాలలా. 'జయ" అలాగే క్షణకాలం అప్రయత్నంగా నాలోకి చూచి మరుక్షణంలో తొట్రుపాటుతో బిందెను చంకనపెట్టుకొని త్వర త్వరగా నడువ పోయి పడిపోయింది.

బిందె సొట్ట పోయింది.

తత్ఫలితంగా 'జయ' అమానుషంగా శిక్షింప బడింది భుజంగరావుచేత. ఒకతండ్రి తన సంతానాన్ని అంత అమానుషంగా హింసింప గలగటం నేనెరుగను.

రాఘవయ్య చెప్పాడు 'రోజూ 'జయ' ను ఎవరో ఒకరు అలా హింసిస్తారట.

"ఎందుకు...?

ఎందుకేమిటి బాబూ! 'జయమ్మ' గారితల్లి భుజంగరావుగారి మూడవభార్య — లేచిపోయింది అటు తల్లిలేదు. ఇటు "జయమ్మ" గారు నిప్పు" ఇంతేం కావాలి" "వస్తా" అంటూ రాఘవయ్య వెళ్ళాడు.

'జయను గురించి నా అభిప్రాయాలు నాలో పాతుకపోయినాయ్. "జయ" పోషణలేక వాడిపోతున్న లత. వీధిలోరాలిపోయి, దుమ్ములో నలిగిపోతున్న పుష్పం...'

జీవితంలోని అనుభవాలు ఎంత విచిత్రంగా వుంటాయో...., దేనిని ద్వేషించి దూరంగా తొలగి పోతామో దానినే తెలియకుండా ఆరాధించి కౌగిలించుకుంటాము. భుజంగరావుని గురించి వాళ్ళ కుటుంబాన్ని గురించి ఏనాడూ ఆలోచిద్దామనుకోలేదు. కాని 'జయ'ను నా ఆలోచనలనుండి త్రోసివేయలేక పోయాను.

* * *

కొంచం దూరపు బంధువు "రామదాసు" బాబాయి కన్పించారు బజార్లో. కన్పిస్తూనే నిలువబెట్టి గోడంతా చెప్పుకొన్నారు.

"మీ జానకిపిన్ని పోయాక, పిల్లల్లతో నా పనిమరీ దుర్భరమయింది నాయినా. అటుపొలం పుట్రా చూచుకోవటం, ఇటుఇంటిదగ్గర పిల్లల్ని సముదాయించుకోవటం, నాస్థితే తారుమారయింది అనుకో....."

పాపం, ఎటూకాని వయస్సులో, పిన్ని పోవటంతో బాబాయికి కష్టాలొచ్చాయి.

"...... ఏదో తప్పదుగా .. ఏడటూ లేస్తూ ఈ బాంధవ్యపు బరువులను లాక్కొని, పోవలసిందే.... పెద్దవాణ్ణి ఇంటర్లో చేర్పించాను. ఆచేర్పించేపాటికి తలప్రాణం తోకకు వచ్చింది. అద్దెలు మండిపోతున్న ఈ వూళ్ళో వాణ్ణి ఓగదిలో వుంచటం నాతలకు మించిన పని అయింది. రోజూ ఈ 5 మైళ్ళు నడిచి వస్తుడున్నా."

"ఎవరూ సుబ్బారావా బాబాయ్"

"అవునా"

"అరే నాకు తెలియదే"

"ఇన్నాళ్ళూ వాడికీ తెలియదట మొన్నీ మధ్యనే ఎవరో చెప్పారని చెప్పాడు. అది సరే కాని నీవేమీ అనుకోకుంటే ఒక్క కోరిక... పసివెధవ రోజూ నడవలేక బాధ పడుతున్నాడు నీగదిలో వుంచుకుంటే ఆ పూటకూలి ఖర్చు ఇచ్చుకొంటాను. బాబాయి అడగలేక అడిగారు "పితృ హృదయం"

" ఓదానికేం పంపు బాబాయ్" అన్నాను.

బాబాయి కొండ ఎక్కినంతగా సంతోషించి "రేపే మంచిది పంపుతాను నాయనా" అంటూ వెళ్ళిపోయారు.

బాబాయి వెళ్ళిపోయాక ఆలోచించాను. సుబ్బారావును రమ్మన్నాను కాని ఆగది అక్కడి పరిస్థితులు వాతావరణం... అక్కడకు మరొకరు రావటం అభిలషణీయమేనా. అంతే కాని బాబాయి పరిస్థితి వైపొక్కసారి దృష్టిసారిస్తే అప్పటికి నేను చేసింది సబబే నేమో!

మరునాడు సుబ్బారావు వచ్చాడు పుస్తకాలతో సహా! ఎంతగానో మారిపోయాడు. ఎత్తుపెరిగాడు. వాజూగ్గా నడవటం అలవరచుకున్నాడు. 18 సంవత్సరాల నవయువకుడు మరి.

"ఇదుగో తమ్ముడూ, యీ యిల్లు, ఇక్కడి పరిస్థితులు చాలా విచిత్రంగా వుంటాయనుకో! అయినా వాటితో మనకనవసరం. మన పని చదువుకోటం కాబట్టి యీ తలుపులు మూసికొని కాలం గడపటం మంచిది. ఇక్కడి వారితో పరిచయాలు స్నేహాలు అభిలషించ దగ్గవికావు. వాళ్ళకి దూరంగా వుండటం చాల శ్రేయస్కరం" అంటూ చిన్న పాటి ఉపన్యాసం మిచ్చాను మొదటి రోజునే. తల వూపాడు.

చదువు...కాలేజి...హోటలు... నిద్ర.. మళ్ళీ కాలేజి...ఇలా దిన చర్యలో పడి కాలాన్ని సాఫీగ హరించటంలో పద్మాము నేను, సుబ్బారావు.

నేనెంత తామర మీదనీటి బొట్టులాకాదాన్ని గడుపు తున్నానో, సుబ్బారావు అక్కడ అలాగే కాలాన్ని గడుపు తున్నాడని నాలో ఏర్పడ్డ భావం చెరగి పోవటానికి కావలసిన పరిస్థితులు,దృష్టాంతరాలు ఎదురవుతాయని, ఏనాడూ అనుకోలేదు.— కాని చెళ్ళున చెంపమీద కొట్టినంత సత్యమైన దృశ్యాలు, నన్ను చకితుణ్ణి చేసి వేశాయి.

సుబ్బారావు కాఫీత్రాగడు. నేను, ఒకనాడు మలుపులో వున్న కాఫీ హోటలుకు వెళ్ళి వచ్చేపాటికి, కుళాయిదగ్గర 'జయ'. కిటికి దగ్గర సుబ్బారావు తదేకంగా ఒకరి నొకరు చూచు కొంటున్నారు. నన్ను చూస్తూనే సుబ్బారావు తప్పుకొన్నాడు. నాలో ఎన్నో ప్రశ్నలు పుదయించాయి. కాని ఏమీఎరగనట్లే, తొణకకుండ గడిపివేశాను..

'జయ' రూపమే అలాంటిది.... ఎదుటివారిలో, తన రూపంతోను, దీనదృక్కులతోను,సానుభూతి పుట్టించేవ్యక్తి"— సమాధాన పరచుకొన్నాను.

మరోనాడు.

సినిమాకు వెళ్ళి రాత్రి 10 గంటలకువచ్చాను. ఎవరో నాగది దగ్గరనుండి త్వర త్వరగా వెళ్ళిపోయారు. నడక గుర్తుపట్టాను 'జయ'— లోపల సుబ్బారావు దీపం ముందు కన్పించాడు.

ఈరెండు దృశ్యాలే చాలు నాలో సుబ్బారావును గురించి, ఒక చిత్రాన్ని ఏర్పరచుకోవటానికి— ఆరెండు దృశ్యాలే చాలు నాలో 'జయ'ను గురించి చిత్రించు కొన్న పవిత్ర చిత్రాన్ని శంకించటానికి సుబ్బారావు తెలిసి తెలియని వయసులో వున్నాడు. ఈ వయసులో అతని జీవితానికి "ముక్కాని"అనవసరం—

"నీప్రవర్తన బాగులేదు" అని చెపుదామనిపించింది. అక్షణంలో అలాంటి ప్రయత్నం ఫలింపక పోవచ్చు అని పూరుకొన్నాను.

మరునాడు సుబ్బారావు కాలేజీకి సెలవు పెడతానన్నాడు. నాలోని అనుమానాలు వేరుతొత్తాయి. "ఎందుకు" అన్నాను.

(మిగతా 29 వ పేజీలో)

(22 వ పేజీ తరువాయి)

"ఒంట్లో బాగలేదు"—

"తమ్ముడూ!నీవూ నాఅంతటి వాడవవుతున్నావు... నీకు చెప్ప వలసిన వాణ్ణికాను..... కాని నాబాధ్యత నేను విస్మరించ లేను. . . . నీవేదో పరీక్షలు పాసయి గొప్ప వాడవయి ఆర్థికంగాదిగజారి పోతున్న మీకుటుంబాన్ని పైకి తీసి ఉద్ధరిస్తావని బాబాయి కొండంత ఆశతో వున్నారు. నీఇలా వ్యర్థుడవై పోవటం బాగలేదు—....."

సుబ్బారావు కొన్ని క్షణాలు నివ్వెర పాటుతో నిలుపబడి పోయాడు—"నేనేంచేశాను' అన్నాడు సంగిగా.

"నాచేత ఎందుకు చెప్పిస్తావు" అన్నాను కటువుగా కొంత సేపలాగే నిశ్శబ్దం ప్రబలిపోయింది. సుబ్బారావు కళ్ళ వెంట జలజలా నీళ్లు కారి పోయాయి— చకితుణ్ణి అయ్యాను. జయ, సుబ్బారావుల మధ్య సాగుతున్న స్నేహం, లీలా మాత్రపు స్థితిలో వుందను కొన్నాను కాని...ఒకరి కంటి వెంట నీరు తెప్పించగల ఒలియమయిందను కోలేదు. ఎవరైనా కంట తడి పెడితే ఇట్టేకరగి పోయే మనిషిని

"జరిగినదేదో జరిగిపోయింది — గతాన్ని మరచిపోతమ్ముడూ.. మన లక్ష్యం — చదువు అంటూ సాగి పోయాను.

రాత్రి 10 గం!లకు ఫిజిక్సు చదువు కొంటున్నాను. సుబ్బారావు ప్రక్కనేచదువుకుంటున్నవాడల్లా చటుక్కున "అన్నయ్యా ! జయకు సాయంకావాలట" అన్నాడు. ఆశ్చర్యపోయాను.

" అవును. .. జయ చాలా మంచిది తెలివి కలది.ఈ ఇంటిలో సాగుతున్న వ్యాపారమంటే అసహ్యించు కొంటుంది. భుజంగరావు 'జయ' నుఎలాగైనా పడుపు వృత్తిలోకి దించాలనిప్రయత్నించి విఫలుడయ్యాడు అందుకే అందరూఅనాదరంగా చూస్తున్నారు: "జయ"ఈఇంటిలో దాసీ కన్నా హీనం........'తల్లి చేసిన పాపానికి.... తండ్రిచేస్తున్న దుర్మార్గానికి.... ఈ అమాయకను మనం దూరంగా నెట్టి వేయడంన్యాయమెలా అవుతుంది '''జయ' హీనపుణ్యురాలు" సుబ్బారావు చెప్పుకు పోయాడు, అశ్రుకణాలు రాల్చాడు. నాహృదయాన్ని కరగించి వేశాడు.

ప్రొద్దున సుబ్బారావును అనవసరంగా అవమానించాననిపించింది, సానుభూతికి ప్రతిబింబం సుబ్బారావు.

"తానీ యమకూపంలో జీవింపలేదట—ఏ అనాధ శరణాలయానికో పంపించ మంటుంది. నీతోమాట్లాడాలనుకొందిట. కాని భయంచేత, మాట్లాడలేక పోయింది —" ముగించాడు సుబ్బారావు

'భూషణకు పొంగిపోతూ, దూషణకు తొలగిపోయే వారే అంతా.

'జయ' నానుండి సహాయం కోరటం, దానికి నేనే తగిన వ్యక్తిగా నిర్ణయించటం, నాలో కొంతమార్పు రావటానికి కారణభూతమయ్యాయని ఒప్పుకోతప్పదు, దాని బాధ్య భారాన్ని భరించటం సులువుకాదు.

'ప్రపంచంలో ఎంతమంది బాధపడుతున్నవారులేరు? వాళ్ళందరిని మనమెక్కడ ఉద్ధరిస్తాం చెప్పు?" అన్నాను.

'కానీ అన్నయ్యా! "జయ" లాంటి అనాధ అలా అమానుషంగా నలిగి నశించి పోవలసిందేనా.. అలాంటి వారికి మనంగా చేయగల్గింది ఏమీ లేదా?"

"బ్రతకటంకోసం, ఆరాటపడేవాళ్ళం— బ్రతకటమే బరువుగా భావించే మనం చేయగల్గింది ఏముంది?" అంటూ లైటు ఆర్పి పండుకొన్నాను— నిద్ర పట్టిందికాదు. ఆలోచనలు 'జయ' మీదకు మళ్ళాయి.

నీతి నియమం అడుగంటి, సౌఖ్యం, ఆనందమే ధ్యేయంగా మారిన ఈయాంత్రిక యుగంలో చుట్టూ ఈగలుమూగిన క్రుళ్ళులో బ్రతుకుతూ,' 'తానొక మానవతి' ని కావాలని కాంక్షించే 'జయను' ఎవరూ పట్టించుకోకుండా వదలివేస్తే, ఆప్రాణి ఏమయిపోవాలి...?

విశాలహృదయత, ప్రగతి, నాగరికత, సంస్కృతి అనాధజనోద్ధరణ' అనే నినాదాలమీద ఉపన్యాసాలిచ్చేవారందరికీ 'జయ' ఒక సవాలు కదూ...?

'జయ' కళ్ళలో మెదిలింది. ఆ అమాయకకు సహాయం చేస్తే పోయింది ఏముంది.. జయకోసమే కేవలం కాకపోయినా, "సుబ్బారావు" నిశ్చింతగా వుండాలంటే, జయను అనాధ శరణాలయంలో చేర్పించాలనుకొన్నాను.

"నాకు తెలుసు నేను చేస్తున్న పనికి లోకం ఎలాంటి రంగును పూసి చాటుతుందో—.."

మరునాడు కాలేజీకి సెలవుపెట్టి సీతానగరం ప్రయాణమై వెళ్ళాను. అక్కడ అనాధ శరణాలయాధ్యక్షురాలు శారదాంబగారితో మాట్లాడాను.

"నాయనా! తండ్రి దగ్గర వుంటున్నదంటున్నావు—తల్లికూడా సజీవి. అలాంటి అమ్మాయిని అనాధగా ఎలాస్వీకరించటం—" అన్నారామె

"ఉన్నారు. బాహ్యంగా బంధువులంతా వున్నారు.కాని.. ఆమె నైతిక జీవితాన్ని కొనసాగించాలంటే.. అనాధే. తల్లితండ్రి గతించి దిక్కులేనివారికీ 'జయకు' భేదంలేదు. అనాధులంతా ఒకేవిధంగా వుండరు. పరిస్థితులు అనుకూలించక, సర్వం కలిగిన వారైనా అనాధలుగా వుంటారు.. అలాంటిదే జయ' అంటూ చెప్పటానికి ప్రయత్నించాను.

అలాంటివారికి ఆశ్రయమివ్వటానికి, ఈ శరణాలయపు నిబంధనలు ఒప్పుకోవు నాయనా" అన్నారు శారదాంబగారు—ఆసాయంత్రమే వచ్చివేశాను.

సుబ్బారావు బాధపడ్డాడు.

• • •

"నేనుబ్రతకలేను—ఆత్మహత్యచేసికొంటాను' అంటోంది జయ. "కన్నబిడ్డనలా హింసించగల తండ్రి నెనెక్కడా చూడలేదు. పాపం శరీరమంతా కదుములు కట్టిపోతున్నాయి జయకు నిరాశతో ఏక్షణాన్నైనా ఆత్మహత్యతో చాలించవచ్చు—"

"అదిగోవిను ఆసన్నగా వినిపిస్తున్న ఏడుపు 'జయ'దే. . .హృదయాలు ద్రవించటం లేదూ. . . ." ఇలా క్షణక్షణానికీ జయ ను గురించి చెపుతూవుండేవాడు సుబ్బారావు. నేనేం చేయను ?

"తమ్ముడూ! ప్రపంచంలోని అనాధలందరు ఒక ఎత్తు 'జయ' ఒక్కతే ఒక ఎత్తుగా భావించి హృదయపూర్తిగా విచారించగలను— అలాంటి అభాగ్యులను చూచి ఒక్కరెండు అశ్రుకణాలు రాల్చగలను—అంతకన్నా నేనేం చేయగలను— ?

సుబ్బారావు అదోలా తెల్లబోయాడు—

• • •

మొదటి సంవత్సరం గడచి పోయింది. గది ఖాళీచేసి, నేనూ సుబ్బారావు ఎవరివూళ్ళకు వాళ్ళం చేరుకొన్నాం. ఆనాడల్లా 'జయ' దీనదృక్కులు మమ్ములను చుట్టుముట్టుతూనే వున్నాయి.

2 నెలలు సెలవలు గడచిపోయాయి.

ఈసారి త్వరపడి ముందుగానే కాలేజీ దగ్గరగా గది తీసికొన్నాము. కాలేజీ ఒకవారం రోజులకు తెరుస్తారనగానే బాబాయిగారి వూరెళ్ళాను. క్రొత్తగది అడ్రసుచెప్పి సుబ్బారావును అక్కడకు రమ్మని చెప్పాను.

"అయితే పాతగది వదిలి వేసినట్లేనా— ?" అన్నాడు 'ఇది రెండవ సంవత్సరం తమ్ముడూ అని చెప్పివచ్చాను,.

కాలేజీ మొదలయిన 15 రోజులకు అనుకోని సంఘటన ఒకటి జరిగింది. సీతానగరం నుండి శారదాంబగారు జాబువ్రాశారు.

"గత సంవత్సరం, ఎవరో అనాధను గురించి చెప్పావు. అలాంటి వాళ్ళకు శరణాలయంలో స్థానం ఎందుకు కల్పించకూడదు అని వాదించావు. నేనూ ఈ శరణాలయపు పెద్దలతో నీలాగే వాదించాను. నియమావళిని మార్చటానికి వారంగీకరించారు. తప్పక ఆ అనాధను తీసికొని వస్తావు కదూ—" అని.

ఈ జాబు మరోమారు 'జయ' ను జ్ఞప్తికి తెచ్చింది. "దేశంలోని 'అనాధ' సేవ మనమెక్కడ చేయగలం. . .ఏదో ఆనాడు ఫలించిందికాదు. మరల అవిచిత్ర పరిస్థితులలోకిప్రవేశించి బాధ్యతలను నెత్తిన వేసికోవటమెందుకు" అన్నాను.

"కాదన్నయ్యా! జయకు తెలియచేద్దాం! తన ఇష్టంవుంటేనే వెళుతుంది. ఆ అమాయకురాలి జీవితంలోని కృష్ణత తొలగిపోకుండా మనమెందుకు అడ్డాలి—" అన్నాడు సుబ్బారావు.

రెండుదినాలు తీవ్రంగా ఆలోచిస్తూ, ఏనిర్ణయానికి రాలేకపోయాను. 'జయ' శరణాలయంలో చేరిన తరువాతనైనా ఇందులోని నాపాత్ర నలుగురికి తెలియకపోదు. ఆనాడు, అంతట ఆపేక్ష, అవసరం, నీకెక్కడిది అని నలుగురు గ్రుచ్చి గ్రుచ్చి అడుగకపోరు. వారికి నా సమా

ధానం ఏమిటి— ? దొంగతనంగా నాకూతురిని అనాధ శరణాలయంలో చేర్పించాడని భుజంగరావు పోలీసు రిపోర్టు ఇవ్వవచ్చు—అక్షణంలో నాస్థితి ఎలాంటిది— ?

ఈ ప్రశ్నల కయితే సుబ్బారావు క్షణమాత్రంలో సమాధానం చెపుతాడు—' లోకంతో నీకు నిమిత్తంలేదని—అన్యాయాన్ని ఎదుర్కోవాలని' వాడి మనస్తత్వమే అలాంటిది. వాడిలోని రక్తానికి వేగంగా పరువెత్తటకు తెలుసు. జీవితానికి వాడినిర్వచనం వేరు. "ముక్కు సూటిగావెళ్ళు. నీప్రపంచాన్ని నీవు కల్పించుకో, నీకు నచ్చిన దానిని హర్షించు—నచ్చనిదానిని గర్హించు' అనే సిద్ధాంతంవాడిది. అలా ముక్కుకు సూటిగాపోతే ఆ ముక్కుకే ముప్పు వాటిల్లవచ్చు' అని ఆలోచించడు. కాబట్టే వాడితో ఈ విషయాన్ని చర్చించటం అనవసరమను కొన్నాను. అలా చర్చించటానికి ప్రయత్నించినా ఫలితాన్ని ముందే తెలుసుకొని ఆ పనిచేయుటమే అవుతుంది.

కాని కర్తవ్య మూఢుణ్ణయి ఏనిర్ణయానికి రాలేకపోవటంతో సుబ్బారావునే సంప్రదించాల్సి వచ్చింది.

"చెప్పానుగా అన్నయ్యా! ఈ విషయంలో మనం అంతగా జోక్యంకల్గించుకోవటంలో ఇష్టంలేనట్టే ప్రయత్నిద్దాం. నేనువెళ్ళి 'జయ' కు పరిస్థితిని ఎరిగించి" నీయిష్టముంటే వెళ్ళు అని చెప్పివస్తాను. అలావెళ్ళిందా . . .అదృష్టవంతురాలు. . .లేదూ. . .మనకర్తవ్యం మనం నిర్వహించిన వాళ్ళమవుతాం—" అన్నాడు. కొంతవరకు వాడుచెప్పింది నాకు నచ్చింది—"
"అలాగే" అన్నాను.

పాపకూపంలోపడి నలగి పోతున్నవారికి స్వర్గ ద్వారాలు తెరచి ప్రవేశిస్తావా అని ప్రశ్నిస్తే కాదనే వారుంటారా ? బహురోగపీడుతుడై మరణానికి దరిదాపులలో వున్నవాణ్ణి 'నాయినా అమృతం తెచ్చాను సేవిస్తావా' అంటే కాదంటాడా—' అలాగే 'జయ' సీతానగరం పోక, ఆ ఆ మురికి కూపంలో కొట్టుకుంటా నంటుందా 'తప్పకవెళతాను" అంటుంది, అని తలపోసాను. 'నాతలపులు తల్లక్రిందులయ్యాయి' 'అలాంటి ఏర్పాటు చేసినందుకు నన్ను అభినందించటం కాపీ సీతానగరం పోనన్నదట—"

ఆశ్చర్యపోయాను.

'ఆ 'జయ' ఒక పిచ్చిపిల్ల అన్నయ్యా! కాకపోతే ఏమిటిచెప్పు. . .తనను నానాహింసలుపెట్టి హీనంగాచూచిన, భుజంగరావు పక్షవాతంతో తీసికొంటున్నాడట, ఆయనకు తాను పరిచర్యలు చేయాలి. సీతానగరం పోనంటుంది. ఎందుకు తనకీ తనకుమాలిన ధర్మం— ?"

"భుజంగరావుకు పక్షవాతమా. . .? ఈ జన్మలోనే తనపాపాలకు ఫలితాన్ని అనుభవిస్తున్నా డన్నమాట!

'చాలవరకు చెప్పిచూచాను. జయ వినలేదు. నాకే విసుగువేసి వచ్చివేశాను"అని చెప్పి స్నానానికి వెళ్ళాడు సుబ్బారావు.

ఇద్దరు అందమైన అమ్మాయిలు ఇలా వాదించుకుంటున్నారు:
'ఎమైనాసరే! నువ్వెవరిని ప్రేమిస్తే: నేనూ వాళ్ళనేప్రేమిస్తాను.'
'అబ్బా!ఇంకొకళ్ళ నెవర్నైనా ప్రేమించవే ఈసారికి'
'లాభం లేదు, నూ రారైనా, ఆరునూరైనా నాపట్టువదలను.'
'అంతేనా! నీమనస్సు మారదన్నమాట.'
'అంతే చచ్చినామారదు నా మనస్సు.'
'అయితేనేను మీ అన్నయ్యను మనసారా ప్రేమిస్తున్నాను.'
తెల్లబోయింది పట్టుబట్టిన అమ్మాయి మొఖం

—అందే గోపాలకృష్ణ

'జయ వినలేదు—". . .జయలాంటి విశాలంగా ఆలోచించగల మనిషి సీతానగరం పోవటానికి ఇచ్ఛగించలేదంటే అక్కడికన్నా ఇక్కడే తాను బ్రతకటంలో పరమార్థ మెక్కువని భావించిందేమో, ఒకనాడు తన భావిజీవితం కోసం తహతహలాడిన వ్యక్తి—ఈనాడు 'పరజీవిత" కోసం పరిశ్రమించాలను కొంటోంది—!!!

ఏమైనా, మాప్రయత్నం జరిపాము. ఫలితం ఎలావున్నా నిమిత్తంలేదు. శారదాంబగారికి 'కొన్ని పరిస్థితులవలన ఆ అనాధను మీశరణాలయానికి రాలేకపోతోం" దంటూ జవాబు వ్రాసివేశాను.

"కోరికోరి నరక కూపంలోకి జారిపోతోంది" అనేవాడు సుబ్బారావు.

అరండల్ పేటనుండి వెళుతున్నాను ఒకనాడు. మసకమసకగా చీకటి పడుతోంది. చేతిలో మందు సీసాలతో ఎదురయింది జయ.

'నమస్కారమండీ' అంది.

'నమస్కారమమ్మా' అన్నాను. బహుశా జయ నాతో మొదటిసారి మాట్లాడటం అదే నేమో!

"మీనాన్నగారికెలావుంది" అన్నాను. భుజంగరావు ఆరోగ్యంమీద నాకు ఆసక్తి కలిగికాదు. ఏదో మాట్లాడకపోతే బాగుండదన్నట్లు.

'అలాగే వుందండి,. . .పాపం మంచం మీద నుండి కూడ కదలలేకపోతున్నారు. ఎన్నిమందులిచ్చినా నానాటికి పరిస్థితి దిగజారి పోతోంది—

"అలాగా..."వస్తా" అంటూ సాగిపోయాను. గదికివెళ్ళాక, జయ ఎంత దీనంగా కన్పించిందో తలపు కొచ్చింది.

నెలరోజులు గడిచిపోయాయి. ఒకనాడు రాఘవయ్య చేతిలో ఒక కాగితంతో వచ్చాడు— 'జయమ్మగారిది మీకిమ్మన్నారు' అంటూ 'దయచేసి మీరొకసారి రాగలరా' అనివుంది. ఎందుకో అర్థమయిందికాదు. నేను సుబ్బారావు బయలుదేరి వెళ్ళాము. దారిలో రాఘవయ్య చెప్పాడు.

"భుజంగరావుకు పక్షవాతం వచ్చినప్పటి నుండి అతడి పరిచర్య అంతా 'జయే' చూస్తూ వున్నదట. తతిమ్మావాళ్ళలో ఒకతె ఎవరితోనే లేచిపోయిందట. మిగిలినవాళ్ళు వ్యాపారాన్ని వాళ్ళు సాగిస్తున్నారు. భుజంగరావు పశ్చాత్తాప పడుతున్నాడు—"

భుజంగరావుకు మెట్లవెంటనేవున్న చీకటిగది ప్రత్యేకించ బడివుంది. . .గంభీరంగా, బలంగా వుండే భుజంగరావు చిక్కిశల్యమై మంచంలో ఒదిగి కన్పించాడు. గ్రుడ్డిదీపం మినుకు మినుకు మంటూవుంది. మేమక్కడకు వెళ్ళగానే, జయ మమ్ము భుజంగరావు దగ్గరకు తీసుకొనివెళ్ళి చెవి దగ్గర ఏదోచెప్పింది.

"మమ్ములను చూస్తూనే వెక్కి వెక్కి ఏడ్చాడు—" వూరుకోండి భుజంగరావుగారూ" అన్నాను.

"అంతేబాబూ! వూరుకోక ఏంచేస్తాను. బాగున్నన్నాళ్ళు నీచంగా బ్రతికాను. ఈనాటికి అనుభవిస్తున్నాను. నాచేత అనాధగా చూడబడి, అసహ్యించు కోబడిన ఈ పసికందే—నాకయింది ఈకుంటి బ్రతుకును సాకుతోంది—"

నాకు జాలివేసింది. పశ్చాత్తాప పడుతున్నాడు మానవుడిని క్షమించటానికి అంతకన్నా మనం ఏమాశించగలం— ?

"రామంగారూ!. . .జయకు అన్యాయం చేశాను. నా పాపానికి నిష్కృతిలేదు. కుమిలి పోయాడు.

"చేతులు కాలాక ఆకులు పట్టుకొంటే లాభం— ?" అన్నాడు సుబ్బారావు. వాడిమనస్తత్వమే అలాంటిది. తనకేర్పడిన భావాలను, మొహాన అనేస్తాడు. ఆ మాటలు అవతల వ్యక్తిని ఎంతగా బాధిస్తవనేది ఆలోచించడు. అసలు అలాంటి వాళ్ళను బాధించటమే వాడి లక్ష్యం—

"తప్పు" అన్నట్లు వాడికేసిచూచాను.

"అవును బాబూ! చేతులు కాలాయి—" నిట్టూర్చాడు భుజంగరావు. 'జయ' మందుకు టైము అయింది అంటూమరోగదిలోకివెళ్ళింది. జయనలా వెళ్ళనిచ్చి'అతి ప్రయాస మీద లేచి కూర్చొని—' రామంగారూ! నేనెలాగూ బ్రతకను. నా తర్వాత దానిగతేం కాను. . .? మీరేదో సీతానగరం శరణాలయం సంగతి కనుక్కొన్నారని

మాటల సందర్భంలో చెప్పింది. దయవుంచి దాన్నెలాగైనా అక్కడికి పంపించండి. . .నిశ్చింతగా చచ్చిపోతాను—'' అంటూ చేతులు పట్టుకొన్నాడు.

భుజంగరావుకూ ముందు చూపు ఉంది. చచ్చి నేనెక్కడికి వెళతానో. బ్రతికి అది ఇక్కడ వుండటం సహించలేను. . .మీలాంటి వారి అండదండలువుంటే దాని బ్రతుకు అది బ్రతుకుతుంది. మీరెంతో మంచివారని. . .తెలిసినవారని చెప్తూ వుంటుంది. . .ఈ పాపకూపం నుండి దప్పి తప్పించండి. తతిమావారంటావా...నాతోపాటు పాపాన్ని పంచుకొంటూ వాళ్ళపాటికి వాళ్ళు బ్రతకకపోరు—అంటూ ఏమేమిటో చెప్తున్నాడు.

జయ పిల్చింది 'ఏమిటి— ?'' అంటూ.

'అదే సీతానగరం విషయం—'' అన్నాను.

ఆ మాట దంతా వాదస్తం...నేనెక్కడికీ పోను. ..'' అంది. భుజంగరావు వెనక్కివాలి మంచంమీద పడుకొన్నాడు. ''అదికాదు జయా! నీ భవిష్యత్తు ఏమవ్వాలి. . .ఆలోచించమ్మా. .'' అన్నాను.

'రామం గారూ! భవిష్యత్తలా వుండండి. ఆయనిలా వదలి నేనెక్కడికీపోను. . .ఈ ప్రపంచంలో 18 సంవత్సరాలు గడిచిపోయాయి. అలాగే భవిష్యత్తూ గడుస్తుంది. నాకాభయం లేదు ''

మాట్లాడలేకపోయాను. భుజంగరావు కళ్ళవెంట నీరుకారిపోతోంది. 'సమయం మించాక మేల్కొన్నాను. లాభం ?

'సరే వస్తాను—' అంటూ బయలుదేరాను. వాకిలివరకు వచ్చింది జయ. 'ఇంతకూ నన్నెందుకు పిలిపించావు జయా— ?

''ఆ విషయమే చెప్పబోతున్నాను—నానాటికి ఆయన పరిస్థితి దిగజారిపోతున్నది. ఈ డాక్టరు వలన లాభం అంతగా కన్పించటంలేదు. మరోచోటికి ఎక్కడికైనా తీసుకొని వెళదామని వుంది. . .మీ అభిప్రాయం కనుక్కొందామని.

'ఆరోగిని కదలించటం అంత మంచిది కాదేమో ఈస్థితిలో—''నా అభిప్రాయాన్ని వెలిబుచ్చాను.

'అంతేనమ్మా..... అదృష్టముంటే నయమవుతుంది....ఇక్కడే వుంచటం మంచిది.'' బయలు దేరాను.

జయ సామాన్య వ్యక్తి కాదు—

కాలేజిలో ముందుకు సాగి పరిస్థితుల ప్రభావంతో కొట్టుకొని పోవటం ప్రారంభించాం. భవిష్యత్తును ఊహించు కొని ఆ భవిష్యత్‌కో రూపాన్ని కల్పించు కొని, ఆ రూపానికి కావలసిన సర్వహంగులును సమకూర్చుకొంటంలో కాలాన్నంతావ్యయపరచు కొంటూ. అందులో ఏదో తృప్తిని,ఆనందం తృప్తిని, ఏదోఆనందాన్ని, మరేదో మితి మించిన విచారాన్ని అనుభవిస్తూ కాలాన్ని గడపటం కాన విచారాన్ని అనుభవిస్తూ, కలాన్నిగడపటం ప్రారంభించాము. గంటలు, రోజులు, నెలలు, క్షణాల్లా సమానంగా గడచి పోయినయి.

పరీక్షలయి పోయినయి. నేను సుబ్బారావు మామావూళ్ళకు వెళ్ళ బోయే ముందు నాటి రాత్రి బయట వెన్నెలలో గాలిని అనుభవిస్తూ మాగుంటూరు జీవితాన్ని సమీక్షించు కొన్నాం.

'స్థూలంగా చూస్తే 2సం:!రాలు కష్టించి చదువు కొన్నాం! బహుశా ఆఫలితాన్ని అందిపుచ్చుకొంటామనుకూడా ! పోతే నైతికంగా ఒకప్రయత్నంలో ఓడిపోయామేమో!!— ''జయ' విషయంలో అన్నాడు సుబ్బారావు.

'వాడికి ప్రతి క్షణానా' జయ కన్పిస్తుందా ?''

''ఓడిపోయామని ఎందుకు భావించాలి ...మన ప్రయత్నం మనం జరిపాము కలసిరాలేదు. సంఘానిది—పైగా జయలాంటి పవిత్రమైన వ్యక్తిని చూడగల్గాం.ఆమె పరిస్థితులను అర్థంచేసికోగలిగాము. సాను భూతితో బాధ పడగలిగాము- -'' అన్నాను.

సుబ్బారావు మాట్లాడలేదు.

రెండు సంవత్సరాల గుంటూరు జీవితాన్ని కాల ప్రవాహంలో కలిపి, స్మృతి పథంలోకి నెట్టివేసి,వెళ్ళి పోయాము.

* * *

విశాఖలో [illegible] యం. యస్ సి లో చేరాను. సుబ్బారావు గుంటూరులోనే బి.యిల్లో చేరాడు—'' మీరు ఇక్కడ చేరమంటే చేరతానుఅన్నయ్యా' అని వ్రాశాను. వాడి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కాక పోయినా వాడక్కడ చేరితేనష్టంలేదు అనిపించటంతో—' అక్కడే చేరు తమ్ముడూ' అంటూ వ్రాశాను.

విశాఖలో హాస్టలు జీవితం గుంటూరులోని కాలేజి చదువుకు ఇక్కడకు పోలికలు లేవు.ఇక్కడ సమస్యలులేవు—క్రొత్త ముఖాలు:...పుస్తకాలు.. ప్రొఫెసరు గారి చుట్టూ తిరగటం, చదువు...లాంటియాంత్రికజీవితం. ఆ, బండి చక్రంలా. జీవితంనుండి విశ్రాంతి కల్పుట్కు బీచివైపు వెళ్ళి 'గుంటూరును, సుబ్బారావును గురించి ఆలోచించే వాణ్ణి. 'జయ' జ్ఞాపకానికొచ్చేది. కళ్ళు చెమ్మగిల్లేవి. ఆబీచిలో వాళ్ళందరిని కేకలేసి 'ఇలాంటి వ్యక్తులూ వున్నారు—' అని చెప్పాలనుకొనేవాణ్ణి.

మధ్య మధ్య సుబ్బారావు జాబులు వ్రాసేవాడు — 'జయ ఇలా శ్రమిస్తే..... తన ఆరోగ్యం కూడా పాడయిపోవచ్చు—'' భుజంగరావు మరణించడు — జయకు ఈ బాధ్యతల నుండి విశ్రాంతి వుండదు—'' ఇలా !

ఆ అభాగ్యుల జీవిత సమస్యలకు అంతంలేదు. వారిజీవితాలలా వేగి పోవలసినదే !

మరో రెండు సంవత్సరాలు గడచి పోయాయి. విశాఖలోనే లెక్చరరుగా జీవితాన్ని ప్రారంభించాను. సుబ్బారావు పంతులు గిరికి కావలసిన పట్టాకోసం గుంటూరు లోనే బి.ఇడి లోచేరాడు.

నెల క్రిందట సుబ్బారావు జాబు వ్రాశాడు— భుజంగరావు తాను సంపాదించిన ఆస్తిని జయ పేరట వ్రాస్తానంటాడట. తతిమావాళ్ళు వద్దు అంటున్నారట. ప్రతిరోజూ ఆయింటిలో గోల... జాతరాను. ఆస్తి కోసం స్వార్థాలు అట్టుడికినట్టు ఉడికి పోతున్నవట—''

'అన్నయ్యా ! భుజంగరావు ప్లీడరు చేత—జయకు ఆస్తి వ్రాయించమంటున్నాడు. జయ వద్దు అంటోంది. నాకేమీ తోచటం లేదు. ఏం చేయను—? ఆ జయ భవిష్యత్తేమి కావాలి- -' అంటూ ఏదో జాబు వ్రాశాను.

నెలతిరక్కముందే 'జయ' చనిపోయింది'అని ఈజాబు.ఆస్తి పాస్తుల కోసం జరిగిన పోరాటంలో ఆ ఆస్తిని మనసా, వాచా, కోరని 'జయ' ఆహుతి అయింది. ఆ చావుకు మూర్ఛలనే పేరు పెట్టారు.

అందరిలాగా పుట్టిన 'జయ'ను లోకం ఏరాకి చేసి వేధించిందికొన్నాళ్ళు. ఆదరణ, కరుణ.అంతకరణాలతో, మానవ జనితమైన సేవన మానవతి 'జయ'కు అమానుష మరణం సిద్ధించింది.

మూడు రోజుల ముందు సుబ్బారావు కలుసుకొన్నప్పుడు''ఆపాడు ఆస్తి నాకొద్దు. మానాన్నకు నయమైతే అదేచాలు. ఇట్లా ఆస్తి అంతా వదలి వేసి నాన్నతో ఏదైనా దూర ప్రాంతం వెళ్ళాలని వుంది—''అని చెప్పిందిట—జయ

దూర ప్రాంతం..... అనంత దూర ప్రాంతానికే వెళ్ళి పోయింది. తిరిగి రానంత దూరం వెళ్ళి పోయింది. అయినా 'జయ' ఎందుకు తిరిగి రావాలి —?

''జీవిత పర్యంతమూ పక్షవాతంతో తీసికొనే భుజంగరావును చూచి విచారించటానికా ?''

క్షణ క్షణానా నీతితో, నిజాయితీలో, బ్రతుకులో అపస్వరాలను పలికిస్తున్న ఈ హీన సమాజాన్ని తిలకించి అందులో హీనంగా బ్రతకటానికా -?''

ఈప్రపంచంలో జయ ఒక్కతే వ్యక్తి- ఆ వ్యక్తి పవిత్రత, సభ్యత, స్వచ్ఛత, సర్వస్వం— ''అంటూ పరలోకం ఆజీవి సాంగత్యం కల్పించ స్వామీ!అంటూ ప్రతిక్షణాన్ని యుగంగా భావిస్తూ,జీవితాన్ని కన్నీటిలో తడుపుతూ బ్రతికే అమల మూర్తి 'సుబ్బారావును' చూడటానికా..? జయ,'అహినపుణ్యురాలు ఎందుకు తిరిగిరావాలి.?

స్మృతి పథంనుండి మేల్కొన్నాను. రాత్రి ఎంత ప్రొద్దు పోయిందో.అలల సవ్వడితప్పఅంతా నిశ్శబ్దంగా వుంది. ఇంటికి వెళ్ళటానికి లేచాను. నామీదుగా రెక్కలల్లార్చు కొంటూ ఏదో తెల్లటి పక్షి ఎగిరి పోయింది

నిర్మల ఆకాశంలో, అలల దూరంలో తారకలు మిలమిలా మెరిసి పోతున్నాయి. ఒంటరితారకల మధ్య చీకటి పేరిగి వుంటుంది.—

★